నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★కరీంనగర్‌లోని రెనె హాస్పిటల్ ప్రక్కన వున్న వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు వర్కర్, డ్రైవర్ కావలెను. రూం+భోజనం ఫ్రీ. సంప్ర|| సెల్ : 7981054327, 7093413912.
NTK-316688

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

PLOT FOR SALE



★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199.
NT-313050

CHANGE OF NAME

★I, YEGEDAPALLI VIJAYA, D/o. Mondaiah, R/o. 6-2-71, Hussainipura, Karimnagar, TS, have Changed My Name as AYISHA, W/o. Mohammad Abbas.
NT-324451

★I, YEGADAPELLI BHOOMAIAH, S/o. Durgaiah, R/o. 6-2-71, Hussainipura, Karimnagar, TS. Changed My Name as MOHAMMAD ABBAS, S/o. Durgaiah.
NT-324451

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# ఆ రెండు శాఖలు మళ్లీ మన జిల్లాకే..

- మంత్రివర్గంలో ఉమ్మడి జిల్లాకు కీలక పదవులు
- దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఐటీశాఖ
- పొన్నం ప్రభాకర్‌కు బీసీ సంక్షేమ శాఖ
- గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ రెండు శాఖలు నిర్వర్తించిన కేటీఆర్, గంగుల

కరీంనగర్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ) : ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులైన దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌కు మంత్రి వర్గంలో చోటు లభించింది. ఉమ్మడి రాష్ట్రంలో పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, లీగల్ మెట్రాలాజీ, శాసనసభా వ్యవహారాల మంత్రిగా పనిచేసిన శ్రీధర్‌బాబుకు ఈ సారి తెలంగాణ రాష్ట్రంలో కీలమైన ఐటీ శాఖతో పాటు ఆయన గతంలో నిర్వహించిన శాసనసభా వ్యవహారాల మంత్రిత్వ శాఖను కూడా ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐటీ శాఖను ఉమ్మడి జిల్లాలోని సిరిసిల్ల నుంచి ప్రాతినిధ్యం వహించిన కేటీఆర్ ఈ పోర్ట్ పోలియోను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఐటీ విస్తరణకు విశేష కృషి చేశారు. ఇప్పుడు ఇదే ఉమ్మడి జిల్లా పరిధిలోని మంథని నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయనకు ఈ అవకాశం రావడం విశేషం. ఇక మరో కీలక నేత పొన్నం ప్రభాకర్‌కు రవాణా శాఖతోపాటు బీసీ సంక్షేమ శాఖను ఇచ్చారు. పార్లమెంట్ సభ్యుడిగా పలు పదవుల్లో అనుభవం ఉన్న ఆయన, ఉమ్మడి జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నుంచి తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరీంనగర్ నుంచి ప్రాతినిధ్యం వహించిన గంగుల కమలాకర్ బీసీ సంక్షేమ శాఖను సమర్థవంతంగా నిర్వహించారు.

**ఉమ్మడి జిల్లాకు ప్రాధాన్యత**

గత బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ప్రాధాన్యత దక్కింది. ఐటీ విస్తరణకు బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చింది. ఈ శాఖను నిర్వహించిన కేటీఆర్ హైదరాబాద్‌లో అనేక ఐటీ పరిశ్రమలు నెలకొల్పడంలో కృతార్థులయ్యారు. ఇప్పుడు ఇదే శాఖను శ్రీధర్ బాబుకు అప్పగించడం రాష్ట్రంలో కరీంనగర్‌కు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నది. బడుగు బలహీన వర్గాల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిలో జిల్లా నుంచి గంగుల కమలాకర్ పాలు పంచుకోగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పొన్నం ప్రభాకర్‌కు ఇదే శాఖను ఇచ్చింది. గతంలో ఈ పదవులు నిర్వహించిన ఇద్దరు జిల్లా నేతల స్థానంలో ప్రభుత్వం మారినా మరో ఇద్దరు కీలక నాయకులకు ఇవే పదవులు రావడం ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశమైంది.

# సింగరేణి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు

- 84 పోలింగ్ కేంద్రాలు
- 27న ఓటింగ్..అదేరోజు కౌంటింగ్
- 12 చోట్ల లెక్కింపు కేంద్రాలు

గోదావరిఖని, డిసెంబర్9: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నెల 27న ఓటింగ్ నిర్వహించి అదేరోజు సాయంత్రం ఫలితాలు ప్రకటించనున్నారు. సింగరేణివ్యాప్తంగా మొత్తం 11 ఏరియాలకు కలిపి 84 చోట్ల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని శనివారం సర్క్యులర్ జారీ చేసింది. పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా రిజీయన్లలో 12 చోట్ల కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

సింగరేణి సంస్థలోని కార్పొరేట్‌లో 5 పోలింగ్ కేంద్రాలు, కొత్తగూడెంలో 6, ఇల్లందులో 3, మణుగూరులో 7, రామగుండం 1వ డివిజన్‌లో 11, 2వ డివిజన్‌లో 6, 3వ డివిజన్‌లో 6, భూపాలపల్లిలో 9, బెల్లంపల్లిలో 5, మందమర్రిలో 11, శ్రీరాంపూర్‌లో అత్యధికంగా 15 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. రామగుండం రీజియన్ 1,2,3 ఏరియాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియను గోదావరిఖని పట్టణంలోని ఆర్జీ 1 కమ్యూనిటీ హాల్లో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# లాంఛనంగా మహాలక్ష్మి, చేయూత ప్రారంభం

- గోదావరిఖనిలో ప్రారంభించిన కలెక్టర్, సీపీ



గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఉచిత ప్రయాణ బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 9: మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, చేయూత పథకంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధి పరిమితి ₹10లక్షల వరకు పెంపు పథకాలను వినియోగించుకోవాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో నిర్వహించిన మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవానికి రామగుండం పోలీసు కమిషనర్ రెమో రాజేశ్వరితో కలిసి హాజరయ్యా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమన్నారు. చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితిని ₹5లక్షల నుంచి ₹10లక్షలకు పెంచామన్నారు. ఈ పథకం కింద 1600 రకాల రోగాల కు 1300 ఎంప్యానల్‌మెంట్ ఉన్న దవాఖానల్లో చికిత్స అందిస్తామన్నారు. నేటి నుంచి ₹10లక్షల వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి రానుందన్నా రు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఆర్టీసీలోని పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సు ల్లో ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. మహిళలు తమ ప్రభుత్వ గుర్తింపు కార్డును బస్సులో చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చన్నారు. అనంతరం కలెక్టర్ మహాలక్ష్మి, చేయూత పథకాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఇక్కడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్‌కుమార్, రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, ఆర్టీసీ ప్రతినిధులు, ఆరోగ్యశ్రీ ప్రతినిధి సతీశ్‌కుమార్, తదితరులు ఉన్నారు. మంథని, డిసెంబర్ 9: మంథని ఆర్టీసీ బస్ స్టాండ్‌లో కాంగ్రెస్ శ్రేణులు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. బస్సులో మహిళలు, ఆడ పిల్లలతో కలిసి ప్రయాణించారు.

# కోరుట్ల మాజీ ఎమ్మెల్యేకు కొప్పుల పరామర్శ



మంథని రూరల్ : మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని రూరల్, డిసెంబర్ 9: హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావును మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్టమధూకర్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకొని ప్రజాజీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. వారి వెంట పుట్ట ముఖేశ్, శంకర్‌గౌడ్ ఉన్నారు.

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలి


- మంత్రి శ్రీధర్‌బాబు ట్వీట్

పెద్దపల్లి, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కేసీఆర్ గాయపడ్డ విషయం తెలిసి బాధపడ్డానని, ఆయన త్వరగా కోలుకోవాలని ట్విట్టర్ వేదికగా శనివారం సాయంత్రం మంత్రి ఆకాంక్షించారు.

## దివ్యాంగులపై సర్కారు చిన్నచూపు

ముత్తారం డిసెంబర్ 9: కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులను చిన్నచూపు చూస్తున్నదని తెలంగాణ దివ్యాంగుల నెట్‌వర్క్ ఉమ్మడి జిల్లా సెక్రటరీ అనంతుల నాగరాజు ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి దివ్యాంగులను విస్మరించడం బాధాకరమన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఫ్రీ బస్ జర్నీ, ఆరువేల పింఛన్, దివ్యాంగురాలైన రజినికి కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగమివ్వడం బాధాకరమనానరు. శనివారం ఆయన ముత్తారంలో విలేకరులతో మాట్లాడారు. సమాజంలో వివక్షకు గురవుతున్న దివ్యాంగులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. ఇచ్చిన హామీ మేరకు బడ్జెట్‌లో 5శాతం నిధులు, ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

## అండర్-14లో ఆనందికి సిల్వర్ మెడల్



విజయ సంకేతం చూపుతున్న ఆనంది

కమాన్‌పూర్, డిసెంబర్ 9: హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం కేంద్రంగా ఎస్‌జీఎస్ఐ ఆధ్వర్యంలో ఈనెల 7 నుంచి 9 వరకు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. అండర్-14 విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి-శంకర్ దంపతుల రెండో కుమార్తె ఆనంది సిల్వర్ మెడల్ సాధించింది. ఆనంది ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతుంది. ఆనందిని కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు అభినందించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, డిసెంబర్ 9: నగరంలోని 33/11కేవీ టవర్ సర్కిల్ సబ్ స్టేషన్‌లో మెయింటనెన్స్ పనులు చేపడుతున్నందున ఆదివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు గంజ్, టవర్, డీఎఫ్‌వో, డాక్టర్ స్ట్రీట్ ఫీడర్లకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-1 ఏడీఈ నరేందర్ ఒక శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఆంగ్ల బోధనపై శిక్షణ తరగతులు

తెలంగాణ చౌక్, డిసెంబర్ 9: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఉచితంగా ఆన్‌లైన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థ బాధ్యుడు రామేశ్వర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆంగ్ల బోధనపై ఆన్‌లైన్ శిక్షణ తరగతులపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ, రాష్ట్ర పరిశోధన విద్యాసంస్థ సహకారంతో విల్ టూ కెన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ సంస్థ ఆధ్వర్యంలో 40రోజుల పాటు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 21 జిల్లాలో ఈ శిక్షణ తరగతులు పూర్తయినట్లు వివరించారు. ఇక్కడ డీఎస్‌వో పాముల దేవయ్య, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.